# NEWS

# COVERAGE

# 2019-20

# NATIONAL SERVICE SCHEME

# TARA GOVERNMENT COLLEGE(A) SANGAREDDY

# ACTIVITIES 2019-20

## రాష్ట్రస్థాయి శిబిరానికి ఎంపిక

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశా
వ చెందిన ఐదుగురు విద్యార్థులు ఎన్ఎస్ఎస్ రాష్ట్రస్థాయి క్యాంపు
వ ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జి పేర్కొన్నారు.
కతీయ యూనివర్సిటీలో ఈనెల 10 వరకు నిర్వహించనున్న శిబి
లో కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు.
ర్యావరణ పరిరక్షణపై ఈ శిబిరం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

Date : 05/04/2019 EditionName : TELANGANA PageNo : 02

## నేచర్ క్యాంపునకు ఐదుగురి ఎంపిక

సంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 4: ఎన్ఎస్ఎస్ రాష్ట్ర స్థాయి నేచర్ క్యాంపునకు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 4నుంచి 10వరకు కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని జాఫర్‌ఘడ్ ఖిల్లాలో జరిగే నేచర్ క్యాంపులో విద్యార్థులు పాల్గొంటారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంపికైన వలంటీర్ల బృందంలో తారా కళాశాలకు చెందిన వారే ఉండడం గర్వకారణమని ప్రిన్సిపాల్ చంద్రముఖర్జి అన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 05 April https://epaper

## ఎన్ఎస్ఎస్ రాష్ట్ర స్థాయి నేచర్ క్యాంప్‌నకు తారా విద్యార్థులు

నవతెలంగాణ-సంగారెడ్డి

తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 5 మంది ఎన్ఎస్ఎస్ రాష్ట్రస్థాయి నేచర్ క్యాంపునకు ఎంపిక కావటం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర ముఖర్జీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 4 నుంచి 10వ తేదీ వరకు కాకతీయ యూనివర్శిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని జఫర్‌ఘడ్ జిల్లాలో ఈ నేచర్ క్యాంపును నిర్వహి స్తున్నట్టు తెలిపారు. 6 విశ్వవిద్యాలయాల నుంచి 75 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొంటున్నారని తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి వెళ్లే 5 మంది వాలంటీర్ల బృందం తమ కళాశాలకు చెందిన వారే కావటం తమ కళాశాలకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఈ క్యాంపులో ట్రెక్కింగ్, క్లైంబింగ్, పర్యావరణ పరిరక్షణ కోసం ఇంకుడు గుంతల నిర్మాణం, ప్రకృతి పరిరక్షణ చర్యలు వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు తెలిపారు. తమ కళాశాలకు ఈ అవకాశాన్ని అందించిన రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్ అధికారి ప్రొఫెసర్ విష్ణుదేవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రకటన తెలిపిన వారిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, నాగరాజు, పద్మజ, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ Fri, 05 April 2019 epaper.navatelangana.com/c/38234589

## రాష్ట్రస్థాయి నేచర్ శిబిరానికి తారా విద్యార్థుల ఎంపిక

సంగారెడ్డి చౌరస్తా : రాష్ట్ర స్థాయి నేచర్ శిబిరానికి తమ కళాశాల నుంచి 5మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎంపిక కావడం కళాశాలకే గర్వకారణమని స్థానిక తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రముఖర్జీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని జఫర్‌ఘడ్‌లో ఈ నెల 4నుంచి 10వ తేదీ వరకు జరిగే శిబిరంలో పాల్గొంటారని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వెళ్లే 5మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ కళాశాలవారే కావడం ఆనందంగా ఉన్నదన్నారు. ఏడు రోజుల పాటు జరిగే శిబిరంలో ట్రెక్కింగ్, క్లైంబింగ్, పర్యావరణ పరిరక్షణ కోసం ఇంకుడు గుంతల నిర్మాణం, ప్రకృతి పరిరక్షణ వంటి కార్యక్రమాలలో పాల్గొంటారని వివరించారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి విష్ణుదేవ్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి Fri, 05 April 2019 https://epaper.ntnews.com/c/38234307

*Five NSS Volunteers selected for State Level Nature Camp to be held at Kakatiya University, Warangal from 04-04-2019 to 10-04-2019.*

# లక్ష్మీనరసింహస్వామి గుట్ట సందర్శన



జఫర్‌గడ్ లక్ష్మీనరసింహస్వామి కొండను సందర్శించిన విద్యార్థులు

**జఫర్‌గడ్, ఏప్రిల్ 5 :** కాకతీయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి శిబిరంలో భాగంగా రెండవ రోజు విద్యార్థులు మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి గుట్టను శుక్రవారం సందర్శించారు. ఈ శిబిరంలో పాల్గొన్న 80 మంది వలంటీర్లు పర్వతారహోణ కార్యక్రమం ద్వారా పలు సాహస కార్యక్రమాలు చేశారు. అనంతరం వారు కొండపై కొలనులు, ప్రకృతి అందాలను తిలకించారు. వలంటీర్లకు గైడ్‌లుగా వచ్చిన ప్రోగ్రాం అధికారులు లక్ష్మీనరసింహస్వామి గుట్ట ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ జానినాయక్, తిరుపతి, శంకరయ్య, రాంబాబు, సతీష్, సత్యనారాయణ, లావణ్య, రాజు, వంశీకృష్ణ, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

*NSS Volunteers visited Jaffargarh Laxmi Narsimha Swamy Temple hill in the part of State Level Nature Camp on 05-04-2019.*

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

**జఫర్‌గఢ్, న్యూస్‌టుడే:** పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం లభిస్తుందని జఫర్‌గఢ్ సర్పంచి బల్లెపు వెంకటనర్సింగరావు అన్నారు. జఫర్‌గఢ్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చేపట్టిన ప్రకృతి శిబిరం కొనసాగుతోంది. వలంటీర్లు శనివారం రామాలయం, హనుమాన్‌నగర్, బస్టాండ్, మసీదు, పంచాయతీ కార్యాలయం, అంబేడ్కర్ కూడలి, స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేటలకు వెళ్లే ప్రధాన రహదారిలో శ్రమదానం చేశారు. పిచ్చి మొక్కలు, చెత్త తొలగించి వీధులను శుభ్రం చేశారు. సర్పంచి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల అధికారి సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు. కాకతీయ డిగ్రీ కళాశాల కార్యక్రమం అధికారి శంకరయ్య, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధికారి తిరుపతి, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల అధికారులు మణికంఠ, అజీజ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



చెత్త తొలగిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

: 07/04/2019 EditionName : TELANGANA PageNo : 04

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల రాక్ క్లైంబింగ్



జఫర్‌గడ్, ఏప్రిల్ 7, మనం న్యూస్ : జఫర్‌గడ్ మండల కేంద్రంలో కాకతీయ విశ్వ విద్యాలయం జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర స్థాయి ప్రకృతి శిబిరం గత నాలుగు రోజులుగా కొనసాగుతుంది. ఆదివారం పోగ్రాం కోఆర్డినేటర్ డా సుంకరి జ్యోతి పర్యవేక్షణలో ఆయా విశ్వ విద్యాలయాలకు చెందిన వాలంటీర్లు స్థానిక గుట్టలపై 300మీటర్ల రాక్ క్లైంబింగ్, 7కి.మీ ల ట్రెక్కింగ్‌లో పాల్గొని సాహస యాత్ర చేశారు. విద్యార్థులకు శిక్షకుడు అట్ల రాజు రెస్క్యూ టెక్నిక్స్‌పై అవగాహన కల్పించాడు. ప్రమాదాలను ముందుగా గుర్తించి రక్షణ పొందడం, ప్రథమ చికిత్స పద్దతులు, పర్వతారోహణ సమయంలో అస్వస్థత, గాయపడిని వారికి తక్షణ చికిత్స, తప్పి పోయిన వ్యక్తులను గుర్తించి గమ్య స్థానాలకు చేర్చడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చాడు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏబీవి డిగ్రీ కళాశాల ప్రోగ్రాం అధికారి సీతారాం సంస్కృతి, సంప్రదాయాలు, వ్యక్తిత్వ వికాసం గురించి విద్యార్థులకు బోధించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కన్వీనర్ డా జానీనాయక్, ఆయా కళాశాలల పోగ్రాం అధికారులు శంకరయ్య, రాంబాబు, సత్యనారాయణ రావు, లావణ్య, తిరుపతి, చంద్రమోహన్ పాల్గొన్నారు.

మనం Mon, 08 April 2019
epaper.manamnews.com/c/38317402

# పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

**జఫర్‌ఘడ్:** రాష్ట్రస్థాయి నేచర్ క్యాంప్‌లో భాగంగా మూడోరోజు శనివారం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు జఫర్‌ఘడ్‌లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ బల్లెపు నరేశ్ ర్యాలీని ప్రారంభించగా, గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా వలంటీర్లు పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్‌ను వాడరాదని నినాదాలు చేశారు. అనంతరం సర్పంచ్ నరేశ్ మాట్లాడుతూ జఫర్‌ఘడ్‌లో రాష్ట్రస్థాయి నేచర్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఆరుజట్లుగా విడిపోయి గ్రామం లో శ్రమదానం చేశారు. అంబేద్కర్ సెంటర్, బస్టాండ్ రోడ్డు, మజీద్, హనుమాన్ వీధి, గాంధీ సెంటర్ లోని చెత్తను, ముళ్ల చెట్లను తొలిగించి, రోడ్లు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు జానీ నాయక్, సత్యనారాయణరావు, శంకరయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై చెత్తను శుభ్రం చేస్తున్న వలంటీర్లు

నమస్తే తెలంగాణ జనగాం Sun, 07 April 2019
https://epaper.ntnew

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



శ్రమదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

**జఫర్‌గఢ్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ బల్లెపు నర్సింగరావు అన్నారు. కాకతీయ యూనివర్సిటి వరంగల్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన జఫర్‌గఢ్‌లో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల వారం రోజుల రాష్ట్ర స్థాయి నేచర్ క్యాంపులో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై వలంటీర్లు శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వలంటీర్లు ప్రధాన రోడ్డు, జూనియర్ కళాశాల, మసీదు, రామాలయం, అంబేడ్కర్ తదితర ప్రదేశాల్లో ఉన్న చెత్త చెదారాన్ని శ్రమదానం ద్వారా తొలిగించారు. ఉదయం, సాయంత్రం సమయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బల్లెపు నర్సింగరావు మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు అధిక ప్రాదన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత కూడ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ పోగ్రాం అధికారి సత్యనారాయణరావు, కేడీసి పోగ్రాం అధికారి శంకరయ్య, డాక్టర్ జానీనాయక్, రాంబాబు, తిరుపతితో వలంటీర్లు పాల్గొన్నారు.

సాక్షి Sun, 07 April 2019
https://epaper.sakshi.com/c/38291537

*NSS Volunteers participated in the Clean and Green Programme & Rock Climbing in the part of State Level Nature Camp on 06-04-2019 and 07-04-2019.*

## ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు అభినందనలు

కొండాపూర్(సంగారెడ్డి): రాష్ట్ర స్థాయిలో కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జనగాం జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి నేచర్ క్యాంపులో పాల్గొన్న తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డా చంద్రముఖర్జీ అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నేచర్ క్యాంపునకు ఉస్మానియా విశ్వ విద్యాలయం తరపున పాల్గొన్న ఐదుగురు కూడా తారా కళాశాల విద్యార్థులే కావడం ఆనందంగా ఉందన్నారు. తమ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రాకేష్, సాయికిరణ్,పవన్ కుమార్,కాశీం అలీ, అనిల్‌కుమార్‌లు వారం రోజులు క్యాంపులో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి కళాశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. వలంటీర్లు ముఖ్యంగా ట్రెక్కింగ్,రివర్ క్రాసింగ్,,రాక్ క్లైంబింగ్,రోప్ వాకింగ్ వంటి అంశాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.ఇలాంటి రాష్ట్ర, జాతీయ స్థాయి శిబిరాలలో పాల్గొనడం వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, సమాకార భావం,సామాజిక అవగాహన వంటివి పెంపొంది సరియైన పౌరులుగా రూపుదిద్దుకునే అవకాశం వుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జగదీశ్వర్,నాగరాజులున్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY Sat, 13 April 2019 https://epaper.sakshi.com/

## జాతీయస్థాయిలో రాణించాలి



రాష్ట్రస్థాయి శిబిరానికి వెళ్లి వచ్చిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ంగారెడ్డి చౌరస్తా: రాష్ట్రస్థాయి నేచర్ శిబిరాన్ని విజయవంతంగా పూర్తిచేసుకున్న ఎన్ఎస్ఎస్ లంటీర్లు జాతీయస్థాయిలో రాణించాలని స్థానిక తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ంద్రముఖర్జీ ఆకాంక్షించారు. తారా కళాశాల నుంచి 5 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రాష్ట్ర ాయి శిబిరానికి ఎంపికై విజయవంతంగా శిబిరాన్ని పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆమె శుక్ర ారం ప్రశంసాపత్రాలను అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్శిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని జఫర్‌ఘడ్‌లో ఈనెల 4 నుంచి 10వ తేదీ వరకు జరిగిన శిబిరంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వెళ్లిన 5మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తమ కళాశాల వారే కావడం ఆనందంగా ఉన్నదన్నారు. ఏడురోజుల పాటు నిర్వహించిన శిబిరంలో ట్రెక్కింగ్, క్లైంబింగ్, పర్యావరణ పరిరక్షణకై ఇంకుడు గుంతల నిర్మాణం. ప్రకృతి పరిరక్షణ వంటి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొన్నారని వివరించారు. ఈ శిబిరంలో పాల్గొ న్న విద్యార్థుల్లో కళాశాలకు చెందిన రాకేశ్, సాయికిరణ్, పవన్‌కుమార్, కాశీంవలి, అనీల్‌కుమార్‌లు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ తమ కళాశాలకు గుర్తింపు తెచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి Sat, 13 April 2019 https://epaper.ntnews.com/c/38465321

## విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-సంగారెడ్డి

కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జనగాం జిల్లా జఫర్‌ఘడ్‌లో ఈనెల 4నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి నేచర్ క్యాంపులో ఉస్మానియా విశ్వవిద్యాలయం తరుపున తారా కళాశాల నుంచి పాల్గొన్న 5 మంది విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ శుక్రవారం కళాశాలలో అభినందించారు.

ఈ ఏడు రోజుల రాష్ట్రస్థాయి శిబిరంలో తమ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రాకేష్, సాయికిరణ్, పవన్‌కుమార్, కాశీంవలి, అనిల్‌కుమార్‌లు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమంలో తమ కళాశాలకు మంచి గుర్తింపును తీసికొని వచ్చారని తెలిపారు. తమ వాలంటీర్లు ముఖ్యంగా ట్రెక్కింగ్, రివర్ క్రాసింగ్, రాక్ క్లైంలుంగ్, రోప్ వాకింగ్ వంటి అంశాలలో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.

రాష్ట్ర, జాతీయ స్థాయి శిబిరాలలో పాల్గొనటం వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, సహకారభావం సామాజిక అవగాహన వంటివి పెంపొంది వారు మంచి పౌరులుగా తయారయ్యే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. జగదీశ్వర్, నాగరాజు, అధ్యాపకులు, వాలంటీర్లు రాకేష్, పవన్‌కుమార్, సాయికిరణ్, కాసింవలి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ Sat, 13 April 2019 epaper.navatelangana.com/c/38465760

## ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు ప్రిన్సిపాల్ అభినందన

సంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 12: కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జనగామ జిల్లా జఫర్‌గడ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి నేచర్ క్యాంపులో తారా కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. ఆ విద్యార్థులు రాకేశ్, సాయికిరణ్, పవన్‌కుమార్, అనిల్‌కుమారలను ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ శుక్రవారం కళాశాలలో అభినందించారు.

ఆంధ్రజ్యోతి Sat, 13 April 2( https://epaper.

*Principal appreciating NSS Volunteers those who are participated in the State Level Nature Camp held at Jaffargarh, Jangoan, Warangal on 04-04-2019 and 10-04-2019.*

# తారా కళాశాలలో బాబూజగ్జీవన్‌రామ్ జయంతి

సంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 4: సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ క్రిష్ణమూర్తి నివాళులర్పించారు. అంటరానితనం నిర్మూలన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రామ్ పాటుపడ్డారని కొనియాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, విశ్వేశ్వరశర్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కళాశాల వైస్ ప్రిన్సిపాల్ క్రిష్ణమూర్తి, విద్యార్థులు

ఆంధ్రజ్యోతి Fri, 05 April 2019
https://epaper.andhrajyothy.com/c/38236499

## బాబు జగ్జీవన్‌రాం సేవలు మరువలేనివి

సంగారెడ్డి చౌరస్తా : బాబు జగ్జీవన్‌రాం జయంతిని గురువారం స్థానిక తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్1,2,3 విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదరికంలో జన్మించి కష్టనష్టాలను ఎదుర్కొంటూ అంటరానితనం నిర్మూలన కోసం ఆయన నిరంతరం పోరాటం చేశారని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటు పడిన వ్యక్తిగా పేర్కొన్నారు. అట్టడుగు నుంచి ఎదిగి దేశ ప్రధాని అయ్యారని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా. జగదీశ్వర్, విశ్వేశ్వర శర్మ, రాజశేఖర్‌లు విద్యార్థులకు జగ్జీవన్‌రాం దేశానికి చేసిన సేవలను వివరించారు.



బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేస నివాళులు అర్పిస్తున్న కృష్ణమూర్తి, విద్యార్థులు

నమస్తే తెలంగాణ సంగారెడ్డి Fri, 05 April 2019
https://epaper.ntnews.com/c/38234240

epaper.eenadu.net

## బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళి



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కృష్ణమూర్తి

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ కృష్ణమూర్తి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కింది స్థాయి నుంచి దేశ ఉప ప్రధాని స్థాయి వరకు ఎదిగి దేశ పాలనా విధాన రూపకల్పనలో ప్రధాన పాత్ర వహించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకులు విశ్వేశ్వరశర్మ, జగదీశ్వర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

Date : 05/04/2019 EditionName : TELANGANA( SANGAREDDY )

*Babu Jag Jeevan Ram Jayanthi o 04-04-2019*

# తారా కళాశాలలో అంబేద్కర్ జయంతి

సంగారెడ్డి అర్బన్, నమస్తే తెలంగాణ: ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశానికి గుర్తింపు తెచ్చిన మహానేత బాబాసాహేబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు చేసి అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశాలకు హాజరైన ఒకే ఒక భారతీయుడు బాబాసాహేబేనని గుర్తుచేశారు. ఆ సమావేశాలలో భారత్ భవిష్యత్‌లో ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదుగుతందని దేశం గర్వపడేలా మాట్లాడినా నేతగా పేరు సంపాదించిన గొప్పనాయకుడన్నారు. దేశానికి పటిష్టమైన ప్రజాస్వామ్యం, పాలనా విధానానికి సంబంధించిన రాజ్యాంగానికి రూపకల్పన చేసిన మహోన్నత వ్యక్తి బాబాసాహేబ్ అని కొనియాడారు. అట్టడుగు నిమ్నజాతుల కులాల వారి అభ్యున్నతికి నిరంతరం పాటుపడిన మహానుభావుడు అంబేద్కర్ అని గుర్తుచేశారు. భావితరాలకు భావి భారతదేశాన్ని దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగాన్ని రూపొందించారని ఆయన స్ఫూర్తిని ప్రతిఒక్కరూ గుర్తు చేసుకోవడం మన కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారి జగదీశ్వర్, అధ్యాపకులు విశ్వేశ్వర శర్మ, జలీల్, జోత్స్న, మంజుశ్రీ, రతన్, అభిజిత్, విద్యాసాగర్, శ్రావణి, రత్నప్రభ తదితరులు పాల్గొన్నారు.



జయంతి వేడుకలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ

నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Sun, 14 April 2019
https://epaper.ntnews.com/c/38489877

# అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి



అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1,2,3 ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ అతిపేదరికంలో పుట్టి ఆ నాటి సమాజంలో ఉన్న సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రధానంగా అంటరానితనానికి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి పాలనా విధానానికి సంబంధించిన రాజ్యాంగానికి రూపకల్పన చేశాడని తెలిపారు. అట్టడుగు నిమ్న కులాల వారి అభ్యున్నతికి నిరంతరం పాటుపడిన మహానుభావుడన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్ అధ్యాపకులు విశ్వేశ్వర శర్మ, జలీల్, జ్యోత్స్న, మంజుశ్రీ, రతన్, అభిజిత్, విద్యాసాగర్, శ్రావణి, రత్నప్రభ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
Sun, 14 April 2019
epaper.navatelangana.com/c/38490103

# తార కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రముఖర్జి, అధ్యాపకులు

**సంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 13:** సంగారెడ్డిలోని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. పేదరికం, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం జలియన్‌వాలా బాగ్ దురంతానికి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారి జగదీశ్వర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులున్నారు.

ఆంధ్రజ్యోతి
Sun, 14 April 2019
https://epaper.andhrajyothy.com/c/38490699

*Dr. B. R. Ambedkar Jayanthi celebrated on 13-04-2019*

ఈనాడు
epaper.eenadu.net

# 'జలియన్ వాలాబాగ్' అమరులకు నివాళి

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: జలియన్ వాలా బాగ్ ఘటనలో మృతులకు స్థానిక తారా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు శనివారం నివాళులు అర్పించారు. కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జి మాట్లాడుతూ ఆంగ్లేయుల దురహంకారానికి జలియన్ వాలా బాగ్ ఘటనే నిదర్శనమన్నారు. దుర్ఘటన జరిగి 100 సంవత్సరాలు పూర్తయినా.. ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు విశ్వేశ్వరశర్మ, జగదీశ్వర్, జలీల్, రతన్, జ్యోత్స్న, మంజుశ్రీ, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.


సంగారెడ్డిలో.. నివాళులు అర్పిస్తూ..

*Observed 100th Jallian Wala Bagh Massacre Day on 13-04-2019.*



స్టూడెంట్ల నాటక ప్రదర్శనలు


డ్యాన్స్ చేస్తున్న స్టూడెంట్

# శ్రద్ధగా చదివితేనే మంచి జీవితం

**సంగారెడ్డి టౌన్, వెలుగు :** స్టూడెంట్లు చదువులో రాణించాలని సిద్దిపేట ప్రభుత్వ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ రాములు అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చరిత్రను వివరిస్తూ ప్రదర్శించిన విద్యార్థుల కళారూపాలు అందరినీ ఆకట్టుకున్నాయి. శ్రద్ధగా చదవితే ఉత్తమ జీవితం మనదేనని వరల్డ్ రికార్డు గ్రహిత పేరడి గురుస్వామి అన్నారు. టీవీ యాంకర్ శిల్ప చక్రవర్తి తన మాటలతో విద్యార్థులను ఉత్సహాపర్చారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు మెమోంటో, ప్రసంశ పత్రాలను చంద్ర ముఖర్జీ అందజేశారు. వేడుకల్లో వైస్ ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఏవో దినేశ్ శుక్ల, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మనోజ్‌కుమార్, జగదీశ్వర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లుగు Wed, 01 May 2019
https://epaper.v6velugu.com/c/38988508

# ఘనంగా తారా డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు

**మన తెలంగాణ/ సంగారెడ్డి టౌన్ :** సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ముఖ్యఅతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ చరిత్రను వివరిస్తూ... ప్రదర్శించిన కళారూపాలు ఆహుతులను అలరించాయి. విద్యార్థుల సంబరాలకు బుల్లితెర యాంకర్ల సందడి తోడుకావడంతో సంతోషాలకు అవదులు లేకుండా పోయింది. కేరింతలు కొడుతూ విద్యార్తుల సందడి చేశారు. చదువు, క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోను తమ ప్రతిభను చాటారు. ఈ వేడుకలకు సిద్దిపేట ప్రభుత్వ కళాశాల నుంచి పదవి విమరణ పొందిన డా. జి.వి. రాములు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ప్రముఖ జీవీ యాంకర్లు శిల్ప యాంకర్లు, లింకాబుక్‌ఆఫ్ అవార్డు గ్రహిత పారడి గురుస్వామి, అనుపమ తిరుమల శెట్టిలు విశిష్ట అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ విద్యార్తుల చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకెళ్లాలన్నారు. పేదవిద్యార్తులు చదివే కళాశాలల్లోను ఇంత ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. పోటీలలో విద్యార్థులు, రాష్ట్రస్థాయిలో అవార్డులు, బహుమతులు సాధించారని, వారందరికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. వేడుకల్లో పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థులకు,అతిధులకు ప్రశంసపత్రాలను ఇచ్చి ప్రోత్సహించారు. వైస్ ప్రిన్సిపల్ క్రిష్ణమూర్తి, దినేష్ శుక్ల, మనోజ్‌కుమార్, డా. జగదీశ్వర్ నాగరాజు, పద్మజ, అభిజిత్,సిద్దు, వెంకటేశం, ప్రవీణ, జలీల్, విశ్వేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.




మన తెలంగాణ Wed, 01 May 2019
epaper.manatelangana.news/c/38988033

epaper.eenadu.net

చుకుని గత వారం రోజులుగా యోగా సాధన చేయించినట్లు డీన్ స్టూడెంట్స్ ప్రొఫెసర్ ప్రభు శంకర్ పేర్కొన్నారు.

★ తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు.



సంగారెడ్డి చౌరస్తా: తారా కళాశాలలో యోగాసనాలు చేస్తున్న బ్రహ్మకుమారీలు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నమస్తే తెలంగాణ సంగారెడ్డి Sat, 22 June 2019 https://epaper.ntnews.com/c/4

సంగారెడ్డి చౌరస్తా: ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలోని ఆయా విద్యా సంస్థల్లో యోగా చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు ఈ సందర్భంగా యోగాసనాలు చేశారు. స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయ, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3 విభాగాల ఆధ్వర్యంలో యోగా డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ యోగా ద్వారా భారతదేశ సాంస్కృతిక, మానవీయ విలువలను ప్రపంచానికి చాటి చెప్పడం ద్వారా ప్రపంచంలో దేశానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించడం భారతీయులందరికీ గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయ సభ్యులు, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి Sat, 22 June 2019 https://epaper.ntnews.com/c/4



సంగారెడ్డి తారా కళాశాలలో..

సాక్షి Sat, 22 June 2019 https://epaper.sakshi.com/c/40642107

కొండాపూర్(సంగారెడ్డి): అంతర్జాతియ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయం,ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో యోగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ, ఎన్ఎస్ఎస్ అధికారులు, బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయం సభ్యులు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.సంగారెడ్డిలోని బాలుర కళాశాలలో ఆయుష్



సంగారెడ్డి చౌరస్తా: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ

నమస్తే తెలంగాణ సంగారెడ్డి Sat, 22 June 2019 https://epaper.ntnews.com/c/

*International Yoga Day on 21-06-2019.*

ఈనాడు
per.eenadu.net

# సత్తాచాటిన కిరణ్!

■ పర్వతారోహణ శిక్షణకు ఎంపిక

■ రాష్ట్రం నుంచి ఎన్నికైన ఏకైక విద్యార్థి



**సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే:** పర్వతారోహణ, నదులను దాటడం, ఆపదలో ఉన్న వారిని రక్షించడం... ఇవన్నీ అంత సులభమైనవి కాదు. శారీరక, మానసిక దృఢత్వంతోపాటు ప్రాణాలకు తెగించే ధైర్య సాహసాలను చూపాల్సి ఉంటుంది. ఇలాంటి వాటిలో ముందుండేలా యువతను తీర్చిదిద్దడానికి ఉద్దేశించిందే పర్వతారోహణ(మౌంటనీరింగ్) శిక్షణ. హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలిలోని అటల్ బిహారీ వాజపేయి ఇనిస్టిట్యూట్‌లో ఈ కేంద్రం ఉంది. కేంద్ర మానవ వనరులు, యువజన వ్యవహారాల శాఖ దీన్ని నిర్వహిస్తోంది. ఎన్‌ఎస్‌ఎస్‌లో భాగంగా విద్యార్థులకు ఇక్కడ కఠినమైన తర్ఫీదు ఇస్తుంటారు. అయితే ఒక రాష్ట్రం నుంచి ఒకరికి మాత్రమే అవకాశం

...మిగతా 7లో

: 28/06/2019 EditionName : TELANGANA PageNo : 01

ఈనాడు
epaper.eenadu.net

# సత్తా చాటిన కిరణ్!

(మొదటిపేజీ తరువాయి) కల్పిస్తారు. ఇలాంటి అరుదైన అవకాశాన్ని సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కిరణ్‌కుమార్ దక్కించుకున్నారు. మొదట తెలంగాణ రాష్ట్రంలోని అయిదు విశ్వవిద్యాలయాల నుంచి ఒక్కొక్కరిని ఎంపికచేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం తరపున కిరణ్‌కుమార్ ఎంపికయ్యారు. ఆయా వర్సిటీల నుంచి ఎంపికైన విద్యార్థులకు వివిధ దశల్లో పరీక్షలు నిర్వహించగా అన్ని అంశాల్లోనూ ప్రతిభ చాటడంతో కిరణ్‌కుమార్ ఒక్కరికే రాష్ట్రం నుంచి శిక్షణకు హాజరయ్యేందుకు ఎంపిక చేశారు. ఇది తమకు గర్వకారణమంటూ తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. చంద్రముఖర్జీ పేర్కొన్నారు.



కిరణ్‌కుమార్‌కు సాయం అందజేస్తున్న తారా కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జీ

## పర్వతారోహణ శిక్షణకు తారా విద్యార్థి ఎంపిక

### రాష్ట్రం నుంచి ఎంపికైన కిరణ్‌కుమార్



కిరణ్‌కుమార్‌కు ఆర్థిక సాయాన్ని అందిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ

సంగారెడ్డి చౌరస్తా: అరుదైన పర్వతారోహణ శిక్షణకు స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎం.కిరణ్ కుమార్ ఎంపికయ్యాడు. రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక విద్యార్థిగా గుర్తింపు పొందాడు. స్థానిక తారా కళాశాలలో బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కిరణ్‌కుమార్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పర్వతారోహణ శిక్షణకు హాజరు కానున్నాడు. ఈ మేరకు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ కిరణ్‌కుమార్‌కు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుంచి 26వరకు హిమాచల్‌ప్రదేశ్‌లోని మనాలిలో గల అటల్ బీహారీ వాజ్‌పేయ్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించే శిక్షణలో పాల్గొంటాడని తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్రం నుంచి ఒకరిని ఈ శిక్షణకు ఎంపిక చేస్తారని, అందులో తారా విద్యార్థి ఎంపిక కావడం సంతోషంగా ఉన్నదన్నారు. కళాశాల అధ్యాపక బృందం కిరణ్ ఎంపికపై హర్షం వ్యక్తం చేశారు. అయితే కిరణ్ ఎంపికకు సహకరించిన రాష్ట్ర రీజినల్ డైరెక్టర్ ఎం.రామకృష్ణ, అడ్మినిస్ట్రేటీవ్ అధికారి కేసీ రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాములుకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, నాగరాజు, పద్మజ, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Fri, 28 June 2019
https://epaper.ntnews.com/c/40819375

## మౌంటనీరింగ్ శిక్షణకు 'తారా' విద్యార్థి ఎంపిక



కళాశాల తరుపున ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న యాజమాన్యం

**నవతెలంగాణ-సంగారెడ్డి టౌన్**

తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎం. కిరణ్‌కుమార్ (బీఏ సెకండియర్ విద్యార్థి) ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడే మౌంటనీరింగ్ శిక్షణకు రాష్ట్రం నుండి ఒక్కడే ఎంపిక కావటం కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రముఖర్జీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం అటల్ బిహారీ వాజ్‌పాయ్ ఇనిస్టిట్యూట్, మనాలి, హిమాచల్‌ప్రదేశ్‌లో జూలై ఒకటి నుండి 26 వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా విద్యార్థి రవాణా ఖర్చుల నిమిత్తం కళాశాల తరుపున ఆర్థిక సహాయాన్ని అందించామని వివరించారు. రాష్ట్ర రీజినల్ డైరెక్టర్ యం. రామకృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కె.సీ. రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రాములు విద్యార్థి ఎంపికలో ముఖ్య పాత్ర వహించినందుకు వారికి ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా. జగదీశ్వర్, నాగరాజు, పద్మజ, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ
Fri, 28 June 2019
epaper.navatelangana.com/c/40819741

## మౌంటెనీరింగ్ శిక్షణకు తార విద్యార్థి ఎంపిక

**సంగారెడ్డి అర్బన్, జూన్ 27 :** ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిం మౌంటెనీరింగ్ శిక్షణకు సంగారెడ్డిలోని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాల చెందిన డిగ్రీ విద్యార్థి ఎం.కిరణ్‌కుమార్ ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ చంద్ర ముఖర్జీ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒకరే ఎంపిక కావడం కళాశా లకు గర్వకారణమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ప్రతి రాష్ట్రం నుంచి ఒకరి చొప్పున కేంద్ర మానవ వనరులు, యువజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యం ఎన్ఎస్ఎస్ డైరెక్టరేట్ వారు నిర్వహించే మౌంటెనీరింగ్ కోర్సుకు కళాశా విద్యార్థి ఎంపికయ్యారని తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని మనాలి అటల్‌బిహారి వాజ్‌పేయి ఇనిస్టిట్యూట్‌లో జూలై 1నుంచి 26వ తేదీ వర శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థి రవాణ ఖర్చుల నిమిత్తం కళాశా తరపున ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. విద్యార్థి ఎంపికలో ప్రధా పాత్ర వహించిన రాష్ట్ర రిజినల్ డైరెక్టర్ రామక్రిష్ణ, ఏవో కేసీ.రెడ్డి, ఓయూ ఎ ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాములుకు ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్ క్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్వర్, నాగరాజు, పద్మ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
Fri, 28 June 2019
https://epaper.andhrajyothy.com/c/40820

*M. Kiran Kumar, B.A., II Year selected for National Level Mountaineering Programme to be held at Atal Bihari Bajpai Institute of Mountaineering, Manali, Himachal Pradesh from 01-07-2019 to 26-07-2019.*

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ

Enlarge

సంగారెడ్డి రూరల్, జూలై 16: సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మెడ్వాన్ సంస్థ ఆధ్వర్యంలో మహిళల అక్రమ రవాణా, బాల్య విహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళాభివృద్ధితోనే నవసమాజ నిర్మాణం సాధ్యమని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ అన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ ఎస్ఐ సుదర్శన్, మెడ్వాన్ సంస్థ కార్యదర్శి మదుసూదన్‌రెడ్డి, డీసీపీవో రత్నం, మెడ్వాన్ కో ఆర్డినేటర్ విజయరేఖ, ఫరీదా, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్వర్, పద్మజ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 17 July 2019
https://epaper.andhr

## మహిళాభివృద్ధితోనే నవ సమాజ నిర్మాణం

కొండాపూర్(సంగారెడ్డి): మహిళాభివృద్ధితోనే నవసమాజం నిర్మాణం అవుతుందని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రముఖర్జీ తెలిపారు.మంగళవారం సంగారెడ్డి పట్టణంలో గల తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్‌లు, మెడ్వాన్, మహిత సంస్థల ఆధ్వర్యంలో మహిళల అక్రమ రవాణా-బాల్య వివాహాల నిరోదం అనే అంశాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ సమాజంలో వెట్టి చాకిరి, బాల్యవివాహాలు మహిళలలో అధికంగా వుందని, ఈ అంశాలపై విద్యార్థులు ముందుగా వారి తల్లిదండ్రులను, ప్రజలను చైతన్యం చేయాలన్నారు.బాల్య వివాహాల వల్ల శారీరకంగా, మానసికంగా అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని, వీటిని నిరోధించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సంగారెడ్డి ఎస్ఐ సుదర్శన్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను, ఆకతాయిల నుంచి ఎదురయ్యే వేదింపులను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా షీ టీమ్‌లను ఏర్పాటు చేసిందన్నారు.మహిళలకు ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు షీ టీంలను సంప్రదించి న్యాయాన్ని పొందాలని సూచించారు.మెడ్వాన్ సంస్థ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఎవరి బాధ్యత వారు సక్రమంగా నిర్వహిస్తే బాల్యవివాహాలను అరికట్టవచ్చన్నారు.మహిళలపై వివిధ రకాలుగా జరుగుతున్న వివక్షలను తొలగించినప్పుడే నవ సమాజ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. షీటీమ్ సిబ్బంది కృష్ణ,ఎంఈఓ వెంకటనర్సిములు,మెడ్వాన్ కో ఆర్డినేటర్ విజయరేఖ,ఫరీదా, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్వర్, పద్మజ ఉన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన

సంగారెడ్డి చౌరస్తా : సమాజంలో వెట్టిచాకిరీ, బాల్య వివాహాలు మహిళల్లో అధికంగా ఉన్నదని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ పేర్కొన్నారు.మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్, మెడ్వాన్, మహిత సంయుక్త ఆధ్వర్యంలో మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాల నివారణ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటనర్సింలు, షీటీం, మెడ్వాన్ కో-ఆర్డినేటర్లు విజయరేఖ, ఫరీదా, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్వర్, పద్మజ, నాగరాజు, కళాశాల అధ్యాపకులు, ఎస్ఐ సుదర్శన్, మెడ్వాన్ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, డీసీపీవో రత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళాభ్యున్నతితోనె నవ సమాజం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ చంద్రముఖర్జీ



హాజరైన విద్యార్థినులు, యువతులు

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: మహిళాభ్యున్నతితోనే నవ సమాజ నిర్మాణం సాధ్యమని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జీ పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో 'మానవ అక్రమ రవాణా-బాల్య వివాహాల నిరోధం' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రజల్లో చైతన్యం తీసుకు రావడం ద్వారానే మానవ అక్రమ రవాణాతోపాటు బాల్య వివాహాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉందన్నారు. ఆపదలో ఉన్న వారు 'షీ' బృందం సేవలు వినియోగించుకోవాలని సూచించారు. మెడ్విన్ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుదర్శన్, కృష్ణా జిల్లా బాలల సంరక్షణ అధికారి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## 'మహిళాభివృద్ధితోనే నవసమాజ నిర్మాణం'

**నవతెలంగాణ-సంగారెడ్డి టౌన్**

మహిళల అభివృద్ధితోనే నవసమాజ నిర్మాణం అవుతుందని తారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ అన్నారు. మంగళవారం తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్, మెడ్వాన్, మహితా సంస్థల ఆధ్వర్యంలో మహిళల అక్రమ రవాణా-బాల్య వివాహాల నిరోధం అనే అంశం పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. పెండ్లీడు వయస్సు రాకముందే బాల్య వివాహం చేస్తున్నారన్నారు. ఈ అంశాలపై విద్యార్థినులు ముందుగా వారి తల్లిదండ్రులు, ప్రజలను చైతన్యం చేయాలన్నారు. అనంతరం సంగారెడ్డి ఎస్సై సుదర్శన్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను, ఆకతాయిల నుండి ఎదురయ్యే వేధింపులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం షీ టీంలను ఏర్పాటు చేసిందన్నారు. మహిళలకు సమస్యలు ఎదురైనప్పుడు షీ టీంలను సంప్రదించి న్యాయాన్ని పొందవచ్చన్నారు. మెడ్వాన్ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎవరి ధర్మం వారు నిర్వహిస్తే బాల్యవివాహాలు ఆపగల్గుతామన్నారు.

కార్యక్రమంలో డీసీపీఓ రత్నం, క్రిష్ణ, ఎంఈఓ వెంకట నర్సింలు, మెడ్వాన్ కో-ఆర్డినేటర్ ఎస్. విజయరేఖ, ఫరీదా, ఎన్ఎస్ఎస్ అధికారులు డా. జగదీశ్వర్, డా. పద్మజ, నాగరాజు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

*NSS Units organised District Level Awareness Programme on Child Marriages with the help of NGOs Mahitha, Medwan on 16-07-2019.*

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

- వివాదాల్లో విద్యార్థులు తలదూర్చొద్దు
- ఎఫ్ఐఆర్ నమోదైతే భవిష్యత్తుకు ప్రమాదం
- ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

6 మాట్లాడుతున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి




# ర్యాగింగ్‌కు పాల్పడితే కటకటాల్లోకే..



మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి. ప్రిన్సిపాల్

**ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి**

సంగారెడ్డి చౌరస్తా : విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. జీవితంలో ఒకసారి ఎఫ్ఐఆర్ నమోదు అయితే భవిష్యత్తు అంధకారం అయ్యే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. అమ్మాయిలు, మహిళలను వేధిస్తే కఠిన చట్టాలు అమలులో ఉన్నాయని గుర్తు చేశారు. బుధవారం స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీతో కలిసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ర్యాగింగ్ చట్ట ప్రకారం నిషేదమని స్పష్టం చేశారు. జిల్లాలో షీటీమ్స్ పనిచేస్తున్నాయని ఎస్పీ వివరించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా షీటీమ్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు పూర్తిగా తమ చదువులపై దృష్టి సారించాలని సూచించారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని, తన తండ్రి చదువుకోలేదని, ఏదైనా సాధించాలనే పట్టుదలతో ఈ స్థాయికి వచ్చానని ఎస్పీ తన చిన్న నాటి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకున్నారు.

**కళాశాలలో ర్యాగింగ్ నిషేధం..**

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ కళాశాల ఆవరణలో ర్యాగింగ్‌ను నిషేధించామని స్ప ష్టం చేశారు. భౌతికంగా కానీ, మానసికంగా కానీ ఎవరికి ఇబ్బందులు ఎదురైనా యూజీసీ నిబంధనల మేర కు కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. సీనియర్లు తమ జూనియర్లను పరిచయం చేసుకుని స్నేహం పెంచుకోవాలని ఆమె సూచించారు. అంతేకాని ఎవరినీ ఇబ్బందులకు గురి చేయవద్దని హితవు చేశారు. అనంతరం ఎస్పీచంద్రశేఖర్‌రెడ్డిని శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు కళాశాల ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశం, యాంటీ ర్యాంగింగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ జ్యోత్స్న, కమిటీ సభ్యులు ఎన్‌సీసీ అధికారి మనోజ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Thu, 01 August 2019
https://epaper.ntnews.com/c/42011287

*NSS Units organised Anti Ragging Programme on 31-07-2019. Sangaraddy District S.P. Chandra Shekar Reddy participated as chief guest.*

ఆంధ్రజ్యోతి 6/19

# ర్యాగింగ్ చేయడం నేరం

**ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి**

**సంగారెడ్డి అర్బన్, జూలై 31:** ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డిలోని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో 'కళాశాలలో ర్యాగింగ్ నివారణ' అంశంపై బుధవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. విద్యార్థులు ఎటువంటి వివాదాల్లో తలదూర్చొద్దని, ఒకసారి ఎఫ్ఐఆర్ నమోదయితే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులకు సంబంధించి కఠినమైన చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆదర్శంగా ఉండాలని సూచించారు. తార కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలోని అన్ని ప్రదేశాల్లో నిఘా కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం ర్యాగింగ్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ జోత్స్న, సభ్యులు ఎన్ఎస్ఎస్ అధికారులు నాగరాజు, జగదీశ్వర్, ఎంసీసీ అధికారి మనోజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



**పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్**

# ర్యాగింగ్‌కు పాల్పడితే భవిత అంధకారం: ఎస్పీ



**గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి**

**సంగారెడ్డి టౌన్:** విద్యార్థి దశ నుంచే ఆదర్శంగా నిలిచేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డిలోని ప్రభుతం తారా డిగ్రీ కళాశాలల యాంటీ ర్యాంగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఒకసారి ఎఫ్ఐఆర్ నమోదయితే భవిష్యత్తు అంతా ఇబ్బందులు పడాల్సివస్తుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జి మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్‌ను నిషేధించినట్లు పేర్కొన్నారు. నిఘా కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం యాంటీ ర్యాంగింగ్‌పై రూపొందించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

nName : TELANGANA PageNo : 10

*NSS Units organised Anti Ragging Programme on 31-07-2019. Sangaraddy District S.P. Chandra Shekar Reddy participated as chief guest.*

## ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

**కొండాపూర్(సంగారెడ్డి):** ఎవరైనా తోటి విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాగింగ్‌కు పాల్పడితే జరగబోయే పరిణామాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో ఉంటూ వివాదాల్లో తలదూర్చి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. ఒకసారి పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైతే ఆ విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినట్లే అని చెప్పారు. ర్యాగింగ్‌పై కఠినమైన చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. యువత డ్రగ్స్ మత్తులో పడి తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, వీలైనంత వరకు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రముఖర్జీ మాట్లాడుతూ తమ కళాశాలలో ర్యాగింగ్ పూర్తిగా నిరోధించామని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాలలో నిఘా కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ర్యాగింగ్ నివారణ కమిటీ కన్వీనర్ జ్యోత్స్న, కమిటీ సభ్యులు, ఎన్ఎస్ఎస్ అధికారులు నాగరాజు, జగదీశ్వర్, ఎన్‌సీసీ అధికారి మనోజ్‌కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



**మొక్క నాటుతున్న ఎస్పీ, ప్రిన్సిపాల్**

*NSS Units organised Tree Plantation Programme in the college campus on 31-07-2019. Sangaraddy District S.P. Chandra Shekar Reddy participated in this Programme.*

Thu, 01 August 2019
https://epaper.sakshi.com/c/42010811

epaper.eenadu.net

15

## పర్వతారోహణకు ఎంపికైన విద్యార్థికి ఆర్థిక సహాయం



చెక్కు అందజేస్తున్న ప్రిన్సిపల్ చంద్రముఖర్జి

**సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే:** కిలిమంజారో పర్వతారోహణకు తమ కళాశాలకు చెందిన బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థి శ్యాంప్రసాద్ ఎంపికయ్యారని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జి పేర్కొన్నారు. బుధవారం పర్వతారోహణకు సంబంధించి అయ్యే ఖర్చులకు గానూ కళాశాల విద్యాశాఖ ద్వారా మంజూరైన రూ.2లక్షల ఆర్థిక సాయాన్ని ఆమె చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థి కిలిమంజారో పర్వతారోహణకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఆగస్టు 7 నుంచి పర్వతారోహణ ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### పాలనాధికారికి కృతజ్ఞతలు

కిలిమంజారో పర్వతారోహణకు కళాశాల విద్యాశాఖ కమిషనర్‌తో మాట్లాడి అవసరమైన సాయాన్ని మంజూరు చేయించినందుకు పాలనాధికారి హనుమంతరావును స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి శ్యాంప్రసాద్ కలిసి మొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాలనాధికారి మాట్లాడుతూ పర్వతారోహణ విజయవంతంగా పూర్తిచేసి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

ite : 01/08/2019 EditionName : TELANGANA PageNo : 15

## విద్యార్థికి ఆర్థికసాయం

### కిలిమంజారో పర్వతారోహణకు ఎంపికైన శ్యాంప్రసాద్



శ్యాం ప్రసాద్‌కు చెక్కును అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జి

**కొండాపూర్(సంగారెడ్డి):** కిలిమంజారో పర్వతారోహణకు ఎంపికై న తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి శ్యాం ప్రసాద్‌కు కళాశాల తరపున రూ 2 లక్షలను మంజూరు చేశామని కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రముఖర్జి తెలిపారు.ఈ మేరకు బుదవారం విద్యార్థి శ్యాంప్రసాద్‌ను అభినందించారు. తమ కళాశాల విద్యార్థి కిలిమంజారో పర్వతారోహణకు ఎంపిక కావడం చాలా సంతోషంగా వుందని, భవిష్యత్‌లో మరిన్ని పర్వతాలను అధిరోహించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థిని అభినందించిన వారిలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు విశ్వేశ్వర శర్మ, అభిజిత్, జగదీశ్వర్, మనోజ్‌కుమార్, శివదీప్తి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 01 August 2019

## కిలిమంజారో పర్వతారోహణకు తారా విద్యార్థి

**సంగారెడ్డి చౌరస్తా:** ప్రపంచంలో ఎత్తైనా కిలిమంజారో పర్వతారోహణకు స్థానిక తారా ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థి ఎంపికయ్యాడు. ఈ మేరకు బుధవారం పర్వతారోహణకు ఎంపికైన విద్యార్థికి ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ రూ. 2లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ టాంజానియాలోని కిలిమంజారో పర్వతారోహణకు తమ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి శ్యాంప్రసాద్ ఎంపికైనందుకు సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రం నుంచి కిలిమంజారా పర్వతారోహణకు ఎంపికైనా విద్యార్థిని ఆమె అభినందించారు. కలెక్టర్ ఎం. హనుమంతరావు ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్‌ను ఒప్పించడం ద్వారా శ్యాంప్రసాద్‌కు రూ. 2లక్షల చెక్కును ఖర్చుల కోసం అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు విశ్వేశ్వరశర్మ, అభిజిథ్, జగదీశ్వర్, మనోజ్ కుమార్, ప్రవీన, శివదీప్తి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Thu, 01 August 2019
https://epaper.ntnews.com/c/42011471

ఆంధ్రజ్యోతి 19/19

## కిలిమంజారో పర్వతారోహణకు విద్యార్థి ఎంపిక



విద్యార్థి శ్యాం ప్రసాద్‌కు చెక్కును అందజేస్తున్న తార కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర ముఖర్జీ

**సంగారెడ్డి అర్బన్, జూలై 31:** సంగారెడ్డిలోని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బీకామ్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి శ్యాంప్రసాద్ టాంజానియాలోని కిలిమంజారో పర్వతారోహణకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ బుధవారం తెలిపారు. కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆర్డర్ ప్రకారం ఆగస్ట్ 7న మొదలయ్యే పర్వతారోహణకు రూ.2 లక్షలను మంజూరు చేసినట్లు ఆమె వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థి శ్యాంప్రసాద్‌కు చెక్కును అందజేశారు. కళాశాల విద్యార్థి కిలిమంజారో పర్వతారోహణకు ఎంపిక కావడం కళాశాలకే గర్వ కారణమని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

*NSS Volunteer Shyam Prasad, B,Com., selected for International Mountaineering Programme to climb Mount Kilimanjaro, Africa*

ఈనాడు
epaper.eenadu.net

# చేనేతను ఆదరిద్దాం.. మహాత్ముడి బాటలో నడుద్దాం



ప్రతిజ్ఞ చేస్తున్న తారా డిగ్రీ కళాశాల విద్యార్థులు

**సంగారెడ్డి టౌన్:** మహాత్ముడు చూపిన మార్గంలో అందరూ నడవాలని, ఇందులో భాగంగా చేనేతను ఆదరించాలని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. చంద్రముఖర్జి పిలుపునిచ్చారు. బుధవారం చేనేత దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో చేనేత ఉత్పత్తులకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారన్నారు. మహాత్ముడు చూపిన మార్గంలో యువత ముందుకు సాగితే సత్ఫలితాలు ఉంటాయని తెలిపారు. అనంతరం చేనేతను ఆదరిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా. జగదీశ్వర్, నాగరాజు, డా. పద్మజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 08/08/2019 EditionName : TELANGANA PageNo : 03

**కొండాపూర్(సంగారెడ్డి):** మహాత్ముడి ఆదర్శాలే యువతకు మార్గదర్శకమని తారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రముఖర్జి తెలిపారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2, 3, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రముఖర్జీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా మహాత్మ గాంధీ నిర్వహించిన సహాయ నిరాకరణ ఉద్యమంలో విదేశీ వస్తు బహిష్కరణకు పిలుపును ఇచ్చారన్నారు. మహాత్ముడి ఆయుధాలైన సత్యం, అహింస, సత్యాగ్రహాలు నేటి యువతకు ఆదర్శం కావాలని తెలిపారు. పురాతన కాలం నుంచి చేనేత వస్త్రాలు వాటి కళా నైపుణ్యాలకు భారతదేశానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. అటువంటి చేనేత వస్త్రాలను నేటి తరం ధరిస్తూ భారత వారసత్వ సంపదను కాపాడాల్సిన బాధ్యత నేటి యువతరంపై ఉందన్నారు. చేనేత వస్త్ర సంపదకు భారత దేశం పుట్టినిల్లు అని అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్వర్, నాగరాజు, పద్మజతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

**సదాశివపేట (సంగారెడ్డి):** సీఎం కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని చేనేతలకు అన్ని విధాలుగా ఆదు

సాక్షి SAKSHI TELUGU DAILY Thu, 08 August 2019 https://epaper.sakshi.com/c/422

**GANDHI GLOBAL FAMILY & GANDHI GYAN PRATHISHAN**
(Regd. No. 683/1975)
Gandhi Bhavan, Nampally, Hyderabad - 500 001.

| | | | |
|---|---|---|---|
| ...lender Reddy<br>...dhra Pradesh<br>...1919 | Prof. V. Subrahmanyam<br>General Secretary<br>Telangana & Andhra Pradesh<br>Cell : 9985117762 | Talakola Purushotham Reddy<br>Secretary (GGF)<br>Telangana & Andhra Pradesh<br>Cell : 9701072327 | Yanala Prabhakar Reddy<br>Secretary (GGP)<br>Telangana & Andhra Pradesh<br>Cell : 9248524789, 964002... |

జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా

(తేది.07-08-2019)

## ప్రతిజ్ఞ

జాతిపిత "మహాత్మాగాంధీ " వారసులమైన మేము భావి భారత పౌరులుగా, చేనేత వస్త్ర ధారణలతో నేటి నుండి బాపు బాటలో నడుచుకుంటూ మన దేశ చేనేత వస్త్ర, కళానైపుణ్యాన్ని, సాంస్కృతిక వారసత్వ సంపదను ప్రోత్సహిస్తానని, కాపాడుతానని మరియు ఆదరిస్తానని రాష్ట్ర ప్రభుత్వం, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ పిలుపు మేరకు నేను చేనేత వస్త్రాలు ధరిస్తూ అలాగే నా కుటుంబ సభ్యులు బంధు మిత్రులు ధరించేటట్లు నా వంతు కృషి చేస్తూ మన దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతానని జాతీయ "చేనేత దినోత్సవ" సందర్భంగా వ్రత నిశ్చయముతో ప్రతిజ్ఞ చేయుచున్నాను.

జై చేనేత    జై జై చేనేత

జై జై గాంధీజీ

## 'తారా'లో జాతీయ చేనేత దినోత్సవం

సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా నిర్వహించిన సహాయ నిరాకరణ ఉద్యమంలో గాంధీ విదేశీ వస్తు బహిష్కరణకు పిలుపునిచ్చి తన జీవితాంతం చేనేత వస్త్రాలనే ధరించడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ సత్యం, అహింస, సత్యాగ్రహాలు నేటి యువతకు ఆదర్శం కావాలని సూచించారు. అనంతరం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జగదీశ్వర్, నాగరాజు, పద్మజా, విద్యార్థులు పాల్గొన్నారు.

Thu, 08 August 2019

*Observed National Handlooms Day on 07-08-2019.*

# 'బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం'



సదస్సులో మాట్లాడుతున్న డా చంద్రముఖర్జీ

కొండాపూర్(సంగారెడ్డి): బాల్య వివాహాలు చేయడం చట్టారీత్యా నేరమని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా చంద్రముఖర్జీ తెలిపారు.మంగళవారం సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, ప్లాన్ ఇండియా,మహిత, మెడ్విన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు, సర్పంచ్‌లకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక కాలంలో మహిళలు తమ కాళ్లపై తాము నిలబడే ఆవసరం ఎంతైనా ఉండాలన్నారు.ఎటువంటి ఆపదలు, ఆటంకాలు వచ్చినా అమ్మాయిలు ధైర్యంగా ముందుకెళ్లి వాటిని ఎదుర్కోవాలని తెలిపారు.18 ఏళ్ల లోపు అమ్మాయిలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఈ విషయంపై గ్రామంలో ప్రజాప్రతినిదులు బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. ప్రతీ విద్యార్థిని పాఠశాలకు రెగ్యులర్‌గా వెళ్లేలా చూడాలని, అప్పుడే గ్రామాభివృద్ధి, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మహిళలను గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం తెలిపారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జగదీశ్వర్,మహిత మెడ్వాన్ కో ఆర్డినేటర్ విజయరేఖ,అధ్యాపకులు జ్యోత్స్న. సర్పంచ్‌లున్నారు.

సాక్షి Wed, 14 August 2019

# బాల్య వివాహాలు చట్ట విరుద్ధం




మాట్లాడుతున్న ప్రిన్సిపల్ చంద్రముఖర్జీ

**సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే:** బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జీ పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్, ప్లాన్ ఇండియా, మహిత, మెడ్వాన్ సంయుక్తంగా బాల్యవివాహాల నిరోధంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాలు ఇప్పటికీ కొనసాగడం సరికాదన్నారు. వీటికి అడ్డుకట్ట వేసేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. 18 ఏళ్లు నిండక ముందే వివాహాలు చేయడం సరికాదన్నారు. మహిళలను గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని వైస్ ప్రిన్సిపల్ వెంకటేశం పేర్కొన్నారు. వరకట్నం, గృహహింసను నిరోధించేందుకు ఉన్న చట్టాలను సక్రమంగా అమలుచేయాల్సిన అవసరముందని తెలిపారు. అనంతరం సదస్సుకు హాజరైన సర్పంచులకు మహిళల సమస్యలు పరిష్కరించాలంటూ విద్యార్థినులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి జగదీశ్వర్, నాగరాజు, జ్యోత్స్న వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన విద్యార్థులు

te : 14/08/2019 EditionName : TELANGANA( SANGAREDDY ) PageNo : 02

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

సంగారెడ్డి చౌరస్తా : ఆధునిక కాలంలో మహిళలు తమ కాళ్లపై తామే నిలబడాల్సిన అవసరం ఉన్నదని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ పేర్కొన్నారు. ప్లాన్ ఇండియా, మహిత, మెడ్వాన్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాతూ ఎలాంటి ఆటంకాలు, ఆపదలు వచ్చినా అమ్మాయిలు ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, నాగరాజు, మహిత, మెడ్వాన్ కోఆర్డినేటర్ విజయరేఖ, అధ్యాపకులు జ్యోత్స్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మోహన్‌సింగ్, సాజిదాబేగం, లక్ష్మి, పవన్‌కుమార్, అమృత, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి Wed, 14 August 2019 https://epaper.ntnews.com/c/42

ఆంధ్రజ్యోతి 5/19

# బాలల అక్రమ రవాణాను నివారించాలి

- డీసీపీవో రత్నం
- పోతిరెడ్డిపల్లిలో విద్యార్థులకు బాలల చట్టాలపై అవగాహన



పోతిరెడ్డిపల్లిలో మాట్లాడుతున్న డీసీపీవో రత్నం

సంగారెడ్డి రూరల్, ఆగస్టు 13: బాలల అక్రమ రవాణాను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీసీపీవో రత్నం కోరారు. సంగారెడ్డి పట్టణ శివారులోని పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు బాలల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో డీసీపీవో రత్నం మాట్లాడారు. బాలల రవాణా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 198 లేదా 100 నంబర్లకు సమాచారాన్ని సమాచారం అందించాలని సూచించారు. బాలలకు ప్రతి ఒక్కరూ రక్షణగా నిలవాలని కోరారు. సదస్సులో చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ యాదగిరి, ఉపాధ్యాయులు మదన్ గోపాల్, అరవింద, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ

## బాల్యవివాహాలు చట్ట వ్యతిరేకం

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 13: బాల్య వివాహాలు చట్ట వ్యతిరేకమని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ అన్నారు. సంగారెడ్డిలోని డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ప్లాన్ ఇండియా, మహిత, మెడ్వాన్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడారు. 18 సంవత్సరాలలోపు బాలికలకు వివాహం చేయడం చట్ట వ్యతిరేకమన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జగదీశ్వర్, నాగరాజు, మహిత, మెడ్వాన్ కోఆర్డినేటర్ విజయరేఖ పాల్గొన్నారు.

*Organised District Level Awareness Programme on Human Trafficking and Child Marriages with the help of District Women welfare and Child Development Department, NGOs Mahitha, Medwan and Plan India on 13-08-2019.*

## 250 మందికి దంత వైద్య పరీక్షలు

**కొండాపూర్(సంగారెడ్డి):** సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎంఎన్ఆర్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎన్ఆర్ దంత వైద్య విద్యార్థులు దంత పరిరక్షణపై అవగాహన కల్పించి, 250 మంది విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.వైద్య శిబిరంలో వైద్యులు విజయ్, మహాలక్ష్మి, దంత వైద్య విద్యార్థులు ,వీరితో పాటు తారా కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు జగదీశ్వర్,పద్మజతో పాటు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY Sat, 17 August 2019 https://epaper.sakshi.com/

## 'తారా' కళాశాలలో వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యులు

**సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే:** స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంఎన్ఆర్ దంత వైద్య కళాశాల బృందం ఆధ్వర్యంలో శుక్రవారం దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు డా. విజయ్, డా. మహాలక్ష్మి పర్యవేక్షణలో ఈ శిబిరం కొనసాగింది. విద్యార్థులకు దంతాల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్వర్, పద్మజ, నాగరాజు పాల్గొన్నారు.